వసంత పంచమి ఉత్సవాలకు ఆహ్వానం

బైంసాటౌన్, ఫిబ్రవరి, 10 : బాసర సరస్వతీ అమ్మ వారి ఆలయంలో ఈ నెల 14వ తేదీన నిర్వహించనున్న వసంత పంచమి ఉత్సవాలకు హాజరు కావాలని ఆలయ ఈవో విజయ రామారావు మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డిని ఆహ్వానించారు. శనివారం దేగాంలోని విఠల్ రెడ్డి నివాసంలో కండువాను కప్పి ఆహ్వాన పత్రికను అందించారు. ఆలయ ప్రధాన అర్చకులు సంజీవ్ పూజారి, పీఆర్వో విలాస్ రావు, తదితరులు ఉన్నారు.

మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డిని ఆహ్వానిస్తున్న ఈవో విజయ రామారావు

భక్తి శ్రద్ధలతో కుంకుమ పూజలు

ఖానాపూర్, ఫిబ్రవరి 10 : ఖానాపూర్ లోని శ్రీసాయిబాబా ఆలయ 27వ వార్షికోత్సవం ఆరు రోజులుగా కనుల పండువగా జరుగుతుంది. శనివారం ఆలయ ప్రధాన అర్చకులు రామోజుల రామకృష్ణ శర్మ భక్తులతో పూజలు చేయించారు. మహాలక్ష్మి ప్రాప్తికై ఆలయ మండపంలో లలిత మాత ఉత్సవ విగ్రహం ఎదుట మహిళలు సామూహిక కుంకుమ పూజలు చేశారు. భక్తులకు అన్నదానం చేశారు. అనంతరం అర్చకులకు ఆలయ కమిటీ అధ్వర్యంలో వస్త్రాలు ప్రదానం చేశారు. ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు అంకం రాజేందర్, కొక్కుల ప్రదీప్ అధ్వ ర్యంలో ఉత్సవాల ఏర్పాట్లు చేపట్టారు. మున్సిపాలిటీ లోని పలు వార్డుల నుంచి మహిళలు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి పూజల్లో పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

కుంకుమ పూజలో పాల్గొన్న మహిళలు

పరీక్షలపై ఆందోళన వద్దు..

లక్ష్మణచాంద, ఫిబ్రవరి 10 : పరీక్షలపై విద్యార్థులు ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ సూచించారు. శనివారం వడ్యాల్ ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించారు. ఏదైనా సబెక్టులో సమస్య ఉంటే వెంటనే సంబంధిత ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలని సూచించారు. ప్రత్యేకంగా పదోతరగతి విద్యార్థులతో మాట్లాడారు. అనంతరం పాఠశాల ఆవరణలో నిర్మించిన డైనింగ్ హాలును పరిశీలించారు. డీఈవో రవీందర్ రెడ్డి, జడ్పీటీసీ ఓస రాజేశ్వర్, తహసీల్దార్ శ్రీలత, ఎంపీడీవో శేఖర్, ఎంపీవో నసీరొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

రికార్డు గదుల పరిశీలన

నిర్మల్ టౌన్, ఫిబ్రవరి 10 : కలెక్టర్ సమీకృత భవనంలో వివిధ సెక్షన్ల కింద ఉన్న రికార్డు గదులను జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ సందర్శించారు. రికార్డులు, వాటి వివరాలు, భద్రత చర్యలను అడిగి తెలుసుకున్నారు. అదనపు కలెక్టర్లు కిశోర్ కుమార్, ఫైజన్ అహ్మద్ పాల్గొన్నారు.

విద్యార్థుల పొలం బాట

సోన్, ఫిబ్రవరి 10 : సోన్ మండలం గంజాల్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శనివారం పొలం బాట పట్టారు. రైతులు పంటల సాగు విధానం ఎలా చేస్తున్నారో అవగాహన కల్పించేం దుకు తీసుకెళ్లినట్లు ప్రధానోపాధ్యాయులు రమేశ్‌బాబు తెలిపారు. విద్యార్థులు సాగు విధానంపై తెలుసుకునేం దుకు వరినాట్లు వేశారు. ఉపాధ్యాయులు సునీత, రత్నమాల, ప్రమీల, ప్రవళిక, తదితరులు పాల్గొన్నారు.

పొలంలో వరి నాటు వేస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

గ్రూప్-4 లో ప్రతిభ

బైంసాటౌన్, ఫిబ్రవరి 10 : మండలంలోని వానల్‌పాడ్ గ్రామానికి చెందిన సంపత్ రెడ్డి గ్రూప్ 4 ఫలితాల్లో జిల్లా స్థాయిలో 37వ ర్యాంకు, రాష్ట్ర స్థాయిలో 1982వ ర్యాంకును సాధించాడు. దీంతో కుటుంబీకులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

కుంటాలలో..

కుంటాల, ఫిబ్రవరి 10 : తాటి సాయి తేజ రాష్ట్ర స్థాయిలో 541 ర్యాంకు, చేపూరి వినయ్ బాబు 3249 ర్యాంకు సాధించారు. అభ్యర్థులను పలవురు అభినందించారు.

ఝరి(బి)లో..

తానూర్, ఫిబ్రవరి, 10 : మండలంలోని ఝరి(బీ) గ్రామానికి చెందిన మేకల పృథ్వీరాజ్ గ్రూప్ 4 ఫలితాల్లో జిల్లాలో 7వ ర్యాంక్ సాధించారు. ఇంతకు ముందు పృథ్వీరాజ్ 2018లో పంచాయతీ కార్యదర్శి ఉద్యోగం పొందిఒక సంవత్సరం పాటు ఆ ఉద్యోగం చేశాడు. పృథ్వీరాజ్‌ను గ్రామ స్తులు అభినందించారు.

గడ్‌చాందలో..

లోకేశ్వరం, ఫిబ్రవరి 10 : మండలంలోని గడ్‌చాంద గ్రామానికి చెందిన కాసు నరేశ్ గ్రూప్ 4 ఫలితాల్లో నిర్మల్ జిల్లా స్థాయిలో 3వ ర్యాంకు సాధించి ప్రతిభ చూపాడు. కుటుంబీకులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

వరి పంట పరిశీలన

సోన్, ఫిబ్రవరి 10 : నిర్మల్ మండలంలోని రత్నాపూర్‌కాండ్లీ గ్రామంలో వరి పంటను మండల వ్యవసాయశాఖ అధికారి వసంత్‌రావు పరిశీలించారు. మోగి పురుగు నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు సూచనలు, సలహాలు అందించారు. ఏవో వెంట రైతులు ఉన్నారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

సోన్, ఫిబ్రవరి 10 : సోన్ మండలంలోని పాక్‌పట్ల జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ఎన్ఆర్ఐ నక్కల హన్మంత్‌రెడ్డి స్టడీ మెటీరియల్స్‌ను అందించారు. మొత్తం 41 మంది విద్యార్థులకు రూ. 20వేల విలువ చేసే స్టడీ మెటీరియల్‌ను ఉచితంగా పంపిణీ చేసినట్లు హెచ్ఎం వెంకన్న తెలిపారు. గ్రామ కార్యదర్శి సంధ్యారాణి, గ్రామస్తులు నక్కల నర్సమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాఠశాలకు సాయం

నిర్మల్ అర్బన్, ఫిబ్రవరి 10 : నిర్మల్ లోని కస్బా ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థులు చేయూతను అందించారు. పాఠశాలకు పెయింటింగ్ డబ్బాలను అందించారు. పూర్వ విద్యార్థులు చాటల శ్రీనివాస్, బీ శ్రీనివాస్, గణేశ్, శ్రీకాంత్, ప్రవీణ్ ఉపాధ్యాయులు భూమన్న, వై సాయన్న తదితరులున్నారు.

మొరం ట్రాక్టర్ల పట్టివేత

పెంబి, ఫిబ్రవరి 10 : మండలంలోని ఇటిక్యాల గ్రామం నుంచి ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా మొరం తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను తహసీల్దార్ లక్ష్మణ్ శనివారం పట్టుకున్నారు. అనంతరం ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ అక్రమంగా ఇసుక, మొరం తరలిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రేకుల షెడ్డు దగ్ధం

బైంసాటౌన్, ఫిబ్రవరి 10 : మండలంలోని లింగా గ్రామం కదం పరుశురాంకు చెందిన రేకుల షెడ్డు శుక్రవారం రాత్రి షార్ట్ సర్క్యూట్‌తో పూర్తిగా దగ్ధమైంది. స్థానికులు మంటలను ఆర్పేశారు. రెవెన్యూ అధికారులు ఘటనా స్థలానికి చేరుకొని నష్టం వివరాలను అంచనా వేశారు. రూ. 37,500ల నష్టం జరిగినట్లు వారు తెలిపారు.

సమ్మె నోటీసు అందజేత

నిర్మల్ టౌన్, ఫిబ్రవరి 10 : వ్యవసాయ కూలీలకు పని భద్రత, కూలీ రేట్లు పెంచాలని ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుబంధం చేయాలని కోరుతూ ఈనెల 16న నిర్వహించనున్న నేపథ్యంలో సమ్మె నోటీసు ఆ సంఘం నాయకులు శనివారం డీఆర్డీవో కార్యాలయంలో అధికారి శ్రీనివాస్‌కు అందించారు. ఉపాధి హామీ కూలీలకు రోజు కూలీ రూ. 270 చెల్లించాలని, వంద రోజుల పని కల్పించాలని సమ్మె నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నాయకులు నూతన్ కుమార్, తిరుపతి, గంగారాం, సాయికిరణ్, తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్లు విడుదల

బైంసా, ఫిబ్రవరి 10 : గ్రామీణ భారత్ బంద్ సంబంధించిన పోస్టర్లను శనివారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే నారాయణ రావు పటేల్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమ్మెకు కాంగ్రెస్ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మురళిమోహన్, సాజిద్ బేగ్, ఆనంద్ రావు పటేల్, రాంచందర్ రెడ్డి, శంకర్ చంద్రే, గజానంద్, మహిపాల్ ఉన్నారు.

మల్లన్న విగ్రహ ప్రతిష్ఠాపన

ఖానాపూర్ రూరల్, ఫిబ్రవరి 10 : గోసంపల్లె గ్రామంలో శ్రీ మల్లన్న నూతన విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాలు శనివారం ప్రారంభమయ్యాయి. ఉదయం గ్రామంలో విగ్రహాల ఊరేగింపు, పుట్టమన్ను సేకరణ, గంగనీళ్లు కార్యక్రమంతో పాటు హోమం నిర్వహించారు.పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. ఆదివారం మల్లన్న దేవుడి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం నిర్వహించనున్నారు. ఆచార్యులు రేవంత్ శర్మ, టేకు ప్రకాశ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

తహసీల్దార్ల బదిలీలు

నిర్మల్ అర్బన్, ఫిబ్రవరి 10 : నిర్మల్ జిల్లాలో పలువురు తహసీల్దార్లు బదిలీ అయ్యారు. లక్ష్మణచాంద తహసీల్దార్ కేశ్రీలతను నిజామాబాద్‌కు దిలావర్‌పూర్ తహసీల్దార్ శ్రీలతను నిజామాబాద్‌కు, కలెక్టరేట్‌లో సూపరింటెండెంట్లుగా పని చేస్తున్న శ్రీనివాస్ జగిత్యాలకు, గజానన్ నిజామాబాద్‌కు, సీహెచ్ సత్యనారాయణ ఆదిలాబాద్‌కు, కిరణ్మయి నిజామాబాద్ జిల్లాకు బదిలీ అయ్యారు. డిప్యూటీ కలెక్టర్‌గా పని చేస్తున్న లోకేశ్వర్ రావును ఆసిఫాబాద్ ఆర్డీవోగా బదిలీ చేశారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

ప్లాట్లు కొనబడును

★హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, పసుమాముల, రామోజీ, కోహెడ, సాగర్ పంపు, గుంతపల్లి, బాటసింగారం, తూప్రాన్‌పేట్, మల్కాపురం, పోచంపల్లిలో ప్లాట్లు కొనబడును. J.సుధాకర్ గౌడ్: 9948172307, 9390846522.
NT-313886

మద్యం (ఆల్కహాల్) మాన్పించబడును

★త్రాగుడు (ఆల్కహాల్) & సిగరెట్, గుట్కా మానండి, మాన్పించండి. త్రాగేవారికి తెలియకుండా ఆయుర్వేద మందుతో మాన్పించవచ్చు. సైడ్ ఎఫెక్ట్స్ లేవు. కేంద్రీయ ఆయుర్వేద. ఫోన్: 9652899899.
NT-319957

COMMERCIAL FOR SALE

★సికింద్రాబాద్, S.D. రోడ్, స్వప్నలోక్-సూర్యకిరణ్ కాంప్లెక్స్, 500 Sft., ఆఫీస్/గోడౌన్, 5వ అంతస్తు, సపరేట్ బాత్‌రూమ్, లిఫ్ట్/పార్కింగ్ కలిగిన కమర్షియల్ స్పేస్ అమ్మకం కొరకు కలదు. సెల్: 9246242210.
NT-319436

CHANGE OF NAME

★I, SREENIVASULU DASARI, S/O DASARI SUBBAIAH, (Old name) R/o H.No. A-1, KK-2 Bungalows, Mandamarri, Mandal: Mandamarri, Dist: Mancherial. I have Changed my name as DASARI SRINIVASULU S/O DASARI SUBBAIAH, (New Name)
NTK-317345

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

గురుకుల సెట్‌కు ఏర్పాట్లు పూర్తి

నిర్మల్‌అర్బన్/సోన్, ఫిబ్రవరి 10 : సంక్షేమ గురుకుల పాఠశాలల్లో ప్రవేశాల కోసం ఆదివారం గురుకుల సెట్‌ను నిర్వహిం చేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కోఆర్డినేటర్ ప్రేమలత తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ గురు కులాల్లో 5వ తరగతి ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఈ పరీక్షను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఉదయం 10నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పరీక్ష జరుగుతుందని ఆమె తెలిపారు. మొత్తం జిల్లాలో 5650 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారని, వీరి కోసం 16 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఒక్కొక్క పరీక్షా కేంద్రానికి ఒక ప్రత్యేక అధికారితోపాటు ఇతర సిబ్బందిని నియమించామని తెలిపారు. విద్యార్థులు అర గంట ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. ఇప్పటికే ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు హాల్‌టిక్కెట్లను డౌన్‌లోడ్ చేసుకొని రావాలని సూచించారు. నిర్మల్, బైంసా, ముధోల్, ఖానాపూర్ నియోజకవర్గంలోని 16 సెంటర్లలో ఈ పరీక్ష ను నిర్వహిస్తున్నట్లు వివరించారు.

నిర్మల్‌అర్బన్ : నిర్మల్‌లో కేటాయించిన పరీక్షా కేంద్రం ఇదే..

క్రీడల్లో నైపుణ్యాన్ని ప్రదర్శించాలి

ముధోల్, ఫిబ్రవరి 10 : విద్యార్థులు క్రీడల్లో తమ నైపుణ్యాన్ని ప్రదర్శించాలని జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి సునీల్ పేర్కొన్నారు. శనివారం ఎడ్‌బిడ్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో పీ సుదర్శన్ రెడ్డి స్మారక మెమోరియల్ నిర్మల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు జిల్లా స్థాయి సబ్ జూనియర్స్ కబడ్డీ సెలక్షన్స్ నిర్వహించారు. ఆయా పాఠశాలల నుంచి దాదాపు 200ల మంది విద్యార్థులు హాజర య్యారు. అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ ప్రవీణ్ రెడ్డి, ఆర్గనైజింగ్ కార్యదర్శి ప్రేమలత, పాఠశాల పీటీ శ్రీధర్, ప్రధానోపాధ్యాయులు నర్సింహాచారి తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న అసోసియేషన్ సభ్యులు

గృహజ్యోతి లబ్ధిదారుల గుర్తింపు

లబ్ధిదారుల వివరాలను తీసుకుంటున్న విద్యుత్ సిబ్బంది

బైంసా, ఫిబ్రవరి 10 : ఆరు గ్యారంటీలలో భాగంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం అమలుకు శనివారం బైంసా పట్టణంలోని పలు వార్డుల్లో విద్యుత్ అధికారులు లబ్ధిదారుల వివరాలు సేకరించారు. ఆధార్ కార్డుతో పాటు మీటరు, రేషన్ కార్డు, ఫోన్ నంబర్ తదితర వివరాలను అధికారులు ప్రజల నుంచి సేకరించారు.

మట్కా నిర్వాహకుడి అరెస్టు

బైంసా, ఫిబ్రవరి 10 : పట్టణంలో మార్కెట్ ఏరియా నందు మట్కా నిర్వహిస్తున్న నిర్వాహకుడు సయ్యద్ జాబీర్‌ను అదుపులోకి తీసుకున్నట్లు పట్టణ సీఐ రాజా రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అతని నుంచి రూ. 8,790, ఒక సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నామన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

నిర్మల్ టౌన్, ఫిబ్రవరి 10 : షెడ్యూల్ కులాల సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం వద్ద ఉన్న షాపింట్ క్లాంపెక్స్ గదులకు వేలం పాట కోసం దరఖాస్తు చేసుకోవాలని ఎస్సీ కార్పొరేషన్ ఈడీ హన్మండ్లు ఒక ప్రకటనలో తెలిపారు. 3, 5, 10కి గదులను అద్దె తీసుకునేందుకు ఆసక్తి గల వారు రూ. 5వేల డిపాజిట్‌తో దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తులను ఈనెల 17 వరకు స్వీకరించనున్నట్లు తెలిపారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఎస్సీలై ఉండి తెల్లరేషన్‌కార్డుతో పాటు డిపాజిట్ రూ. 50వేలు ముందుగానే చెల్లించాల్సి ఉంటుందని ఇతర వివరాలకు కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

ట్రాఫిక్ పోలీసుల స్పెషల్ డ్రైవ్

మాట్లాడుతున్న ఎస్ఐ రాజశేఖర్

నిర్మల్ అర్బన్, ఫిబ్రవరి 10 : రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ట్రాఫిక్ పోలీసులు శనివారం నిర్మల్‌లోని పలు చోట్ల స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఇందులో హెల్మెట్, లైసెన్స్‌లు లేకుండా వాహనాలను నడుపుతున్న 40 మంది వాహనదారులను పట్టుకొని వారికి ట్రాఫిక్ ఎస్ఐ రాజశేఖర్ అవగాహన కల్పించారు. వాహనదారులందరూ రోడ్డు నిబంధనలు పాటించాలని, వాహనాలకు సంబంధించిన అన్ని ధ్రువీకర ణ పత్రాలను వెంట ఉంచుకోవాలన్నారు.

షీటీం సేవలపై అవగాహన

నిర్మల్ అర్బన్, ఫిబ్రవరి 10 : నిర్మల్‌లోని మంజులాపూర్ ఉన్నత పాఠశాలలో శనివారం పాఠశాల విద్యార్థులకు షీటీం సేవలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రదానోపాధ్యాయులు సిద్ద పద్మ, షీటీం పోలీసులు మాట్లాడుతూ మహిళలను ఎవరైన వేధిస్తే వెంటనే డయల్ 100కి గానీ షీటీం పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. షీటీం కానిస్టేబుల్ రమాదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మద్దిపడగలో స్వచ్ఛతా వారోత్సవాలు

కొత్తమద్దిపడగలో ర్యాలీ తీస్తున్న డీఆర్డీవో విజయలక్ష్మి

కడెం, ఫిబ్రవరి 10 : మండలంలోని కొత్త మద్దిపడగ గ్రామంలో శనివారం స్వచ్ఛ తా వారోత్సవాల్లో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించిన అనంతరం డీఆర్డీవో విజయలక్ష్మి మాట్లాడారు. యువత మేలుకోవాలని, మద్యం, గంజాయి మానుకోవాలని సూచించారు. మద్యపానం వల్ల కలిగే అనర్థాల వల్ల జరిగే నష్టాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జయదేవ్, పంచాయతీ కార్యదర్శి ఫిరోజ్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలను సందర్శించిన ఎంపీపీ

బైంసాటౌన్, ఫిబ్రవరి 10 : మండలంలోని ఇలేగాం ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలను శనివారం ఎంపీపీ అబ్దుల్ రజాక్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పాఠశాల సమస్యలను వివరించారు. పాఠశాలలో 80 మంది విద్యార్థులు ఉన్నారని, ఇద్దరు ఉపాధ్యాయులను డిప్యూటేషన్‌పై వేరే పాఠశాలకు పంపడంతో విద్యార్థులు చదువుకు దూరం కావాల్సి వస్తుందని తెలిపారు. ఎమ్మెల్యే రామారావు పటేల్ సహకారంతో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎంపీపీ హామీ ఇచ్చారు. ఆయన వెంట బీజేపీ నాయకులు బోస్లే భాజీరావు, మహాగాం మాజీ సర్పంచ్ రాకేశ్, విద్యాకమిటీ చైర్మన్ మాధవరావు, తదితరులు ఉన్నారు.

ఇలేగాం ప్రభుత్వ పాఠశాలలో రికార్డులను పరిశీలిస్తున్న ఎంపీపీ రజాక్

భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలి

నృత్యం చేస్తున్న విద్యార్థులు

నిర్మల్ అర్బన్, ఫిబ్రవరి 10 : విద్యార్థులకు ఇంటర్ విద్య కీలకమని, ప్రణాళికాబద్ధంగా చదువుకొని భవిష్యత్ బంగారు బాటలు వేసుకునేలా తీర్చిదిద్దుకోవాలని ఇంటర్మీడియట్ నోడల్ అధికారి పరుశరాం పేర్కొన్నారు. శనివారం నిర్మల్‌లోని మయూరి హోటల్‌లో దీక్ష జూనియర్ కళాశాల వార్షికోత్సవాని ఆయన హాజరై మాట్లాడారు. విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదువుకుంటేనే మంచి మార్కులు సాదించవచ్చన్నారు. విద్యార్థులు ఇప్పటి నుంచే పోటీ పరీక్షలపై దృష్టి సారించాలని సూచించారు. సెల్‌ఫోన్, ఇతర దురలవాట్లకు దూరంగా ఉండి లక్ష్య సాధనకు కఠోరంగా శ్రమించాలని పేర్కొన్నారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు. అనంతరం విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక నృత్యాలు ఆకట్టుకున్నాయి. కళాశాల ప్రిన్సిపాల్ వెంకట్ రెడ్డి, సూపరింటెండెంట్ ప్రమోద్ రావు ఉన్నారు.

కుష్ఠు వ్యాధి నివారణపై అవగాహన

సోన్, ఫిబ్రవరి 10 : నిర్మల్ మండలంలోని అనంతపేట్ గ్రామంలో కుష్ఠు వ్యాధి నివారణపై అవగాహన సదస్సును శనివారం నిర్వహించారు. సోన్ పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్యులు, ఆరోగ్య సిబ్బంది కుష్ఠు వ్యాధి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. వ్యాధి సోకిన వారికి ప్రభుత్వం ద్వారా ఉచితంగా వైద్యం అందిస్తారని పేర్కొన్నారు. అనంతరం ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. డీపీఎంవో రాజేశ్వర్, సిబ్బంది కళావతి పాల్గొన్నారు.



ప్రతిజ్ఞ చేస్తున్న లెప్రసీ సిబ్బంది

నిందితుడిని కఠినంగా శిక్షించాలి

ఖానాపూర్ టౌన్, ఫిబ్రవరి 10 : ఖానాపూర్‌లోని అంబేద్కర్ నగర్ కాలనీకి చెందిన షెట్పెల్లి ఆలేఖ్యను అతి కిరాతకంగా హత్య చేసిన నిందితుడు జూకింది శ్రీకాంత్‌ను కఠినంగా శిక్షించాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ప్రజా సంఘాల అధ్వర్యంలో శనివారం అలేఖ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భం గా విలేకరులతో మాట్లాడారు. సీపీఐ ఎంఎల్(ప్రజా పంథా) ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి నందిరామయ్య, నాయకులు మాట్లాడుతూ నిందితుడికి బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు సహకరించవద్దని విజ్ఞప్తి చేశారు. నాయకులు కే రాజన్న, సమత కట్ట లక్ష్మి, తిలాక్‌రావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రజా సంఘాల నాయకులు

ఆరోపణలు నిరూపిస్తే దేనికైనా సిద్ధం

నిర్మల్ టౌన్, ఫిబ్రవరి 10 : తాను అవినీతి అక్రమాలకు పాల్పడ్డానని వీడీసీ సభ్యులు అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని సోన్ మాజీ సర్పంచ్ వినోద్‌కుమార్ ఆరోపించారు. నిర్మల్‌లోని విశ్రాంతి భవనంలో శనివారం సాయంత్రం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. చెట్లను గ్రామ పంచాయతీ తీర్మాణం మేరకే కోతుల బెడదను నివారించేందుకు నరికివేశామని, దీనిపై అసత్యపు ఆరోపణలు చేస్తూ రూ. 5లక్షల అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించడం ఎంతవరకు సమంజస మన్నారు. దాన్ని నిరూపిస్తే దేనికైనా సిద్ధమని ఆయన సవాల్ విసిరారు.